శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

పంచాయతీ కార్యదర్శిపై ఆర్.డి.ఓ ఫైర్

జలదంకి,ఆగస్టు16,ప్రభాతవార్త: విధులకు హాజరుకాని వారి గూర్చి వకాల్తా ఎందుకు పుచ్చుకుంటున్నావు ఒక సారి సెలవు పెట్టాడంటావు,ఫోను మెస్సేజ్ అని చెబుతావు,బాగాలేదని అంతలోనే నాలుక కరచుకుంటావు ఏంటిది ఎందుకంత ఆయనకు నీకు మధ్య ఏంటసలు అంటూ కావలి ఆర్.డి.ఒ శీనానాయక్ పంచాయతీ కార్యదర్శి సూటిగా ప్రశ్నించి ఆగ్రహం వ్యక్తంచేశాడు. మంగళవారం ఆర్.డి.ఒ జలదంకి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా సిబ్బంది విదులకు ఎంతమంది హాజరయ్యారు,ఫీల్డ్‌పై వెళ్లింది ఎవరు వంటి వివరాలు రాబట్టారు. హాజరు పట్టీ పరిశీలించారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్ గూర్చి వాకబుచేశాడు.దానిపై కార్యదర్శి వెంకటేశ్వర్లును ప్రశ్నించగా పొంతనలేని సమాదానం ఇచ్చాడు.సెలవు పెట్టాడా లేక నీకేమైనా మెసేజ్‌పెట్టాడాని క్లారిటీ ఇవ్వమన్నాడు.దీంతో మరోసారి తడబడడం కార్యదర్శి వంతయింది.అంతటితో వదలక ఫోన్ మెసేస్ పరిశీలించాడు.అందులో ఎక్కడా బాగౌలేదన్న పదమేలేకపోవ దాన్ని గూర్తించి అసహనం వ్యక్తం చేశాడు.తప్పయ్యా ఇంజనీరింగ్ అసిస్టెంటంటే ఎంత భాద్యతగల పోస్టు నాడు,నేడు పనులు,బిల్డింగ్స్,స్కూళ్ళకు వెళ్ళొచ్చాడా లేదా హైస్కూళ్ళకు సెకండ్ ఫేస్‌లో ఏమొచ్చాయి వంటివి అన్నీ చూడాల్సిన ఉద్యోగం, అంతటి గురుతర భాద్యతలను చూడాల్సిన ఉద్యోగి ఇలా అంటూ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపాడు.ఒక వైపు జిల్లాకలెక్టర్ ఇటువంటి వాటిపై చాలా సీరియస్‌గా వున్నాడు ఈ స్తితులలో మీరు ఎంత యాక్టీవ్‌గా వుండాలి అంటూ మందలించాడు.ఈసచివాలయ పరిధిలో ప్రదానమంత్రి ఆవాజ్‌యోజన పదక పొజిషన్ సర్టిఫికేట్లు ఎన్ని పెండింగ్‌లో వున్నాయి,ఒ.టి.ఎస్ రిజిస్ట్రేషన్ పెండింగ్ ఎన్ని వంటి వివరాలు ఆరాతీసి ఒకటి,రెండు రోజులలో కంప్లీటు చేయాండని ఆదేశించారు.అనంతరం సచివాలయ ఆవరణలో వేచివున్న ఆర్జీదారులతో మాట్లాడారు.మీసమస్యలేంటి ఎందుకొచ్చారని వారి అర్జీలను పరిశీలించారు. పరిష్కరించమని అదికారులకు సూచించాడు.ఆయన వెంట తహసిల్‌దార్ శీతామహాలక్ష్మి,ఎం.పి.డి.ఒ ఆదినారాయణలు వున్నారు.

పోలేరమ్మ తల్లి సన్నిధిలో లక్షకుంకుమార్చన

సంగం ఆగష్టు 16 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డిపాలెం గ్రామంలోని గ్రామదేవత పోలేరమ్మ తల్లి సన్నిధిలో అత్యంత భక్తి శ్రద్ధల నడుమ సామూహిక లక్షకుంకుమార్చన నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని లక్షకుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు గోసుకోండ వెంకటరమణ మాట్లాడుతు శ్రావణమాసంలో మంగళవారం నాడు లక్షకుంకుమార్చన చేస్తే సకల శుభాలు కలుగుతాయని తెలిపారు.ఈ మాసం అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైనదని చెప్పారు.అనంతరం పోలేరమ్మ ఆలయ అర్చకులు బొమ్మలాట కోటేశ్వరరావు మాట్లాడుతు అన్నారెడ్డిపాళెం గ్రామ దేవత పోలేరమ్మ తల్లి అత్యంత మహిమాని వ్తతురాలని తెలిపారు.కోర్కెలు తీర్చే కొంగుబంగారమని అన్నారు.ఈతల్లి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు.ప్రతి మంగళవారం పోలేరమ్మ తల్లికి విశేష పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం కార్యక్రమ పర్యవేక్షకులు బండా హరికిషోర్‌రెడ్డి మాట్లాడుతు పోలేరమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇటీవల అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని చెంబేటి రామూర్తి,చెంబేటి సరస్వతీమ్మ దంపతులు తీసిచ్చారని,అలాగే అమ్మవారి త్రిశూలాన్ని జగన్నాధం వెంకటనరసయ్య దంపతులు బహుకరించారని తెలిపారు.దాతలు స్పందించి పోలేరమ్మ తల్లి ఆలయాభివృద్ధికి సహకరించాలని కోరారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేటినుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ప్రయోగ పరీక్షలు

నెల్లూరు,ఆగస్టు16 ప్రభాతవార్త-విద్య నేటి నుండి ఈనెల 22వ తేదీ వరకు నగరంలోని స్దానిక డికెడబ్ల్యూ కళాశాలలో ఇండర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ప్రాక్టికల్స్ జనరల్ పరీక్షలు నిర్వహించనున్నామని పరీక్షల కన్వీనర్, ఇంటర్‌బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి టి.వరప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. నేటి నుండి ఉదయం9 గంటలనుండి 12గంటలవరకు, మధ్యాహ్నం 2గంటలనుండి 5 గంటల వరకు రెండు సెషన్స్‌లో ఈ ప్రాక్టికల్స్‌ను నిర్వహించనున్నామని ఇందుకోసం అన్నీ పేర్పాట్లను పూర్తిచేశామన్నారు. అలాగే వోకేషనల్ ప్రాక్టికల్స్ బ్రిడ్జికోర్స్ పరీక్షలను నేటి నుండి 19వ తెదీ వరకు నిర్వహించనున్నామని తెలిపారు. విద్యార్ధులు కేంద్రానికి నిర్ణీతసమయానికి గంట ముందుగానే చేరుకునే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

కాలువలపై విచారణ జరపాలి

నెల్లూరురూరల్, ఏప్రిల్16 ప్రభాతవార్త జిల్లాలో నిర్మించిన లేఅవుట్‌లలో ఉన్న పారుదల కాలువలపై విచారణ జరపాలని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అల్లీపురం వద్ద ఓలేఅవుట్‌లో కాలవలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలువలు ఆక్రమణలు గురవుతుంటే జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు ఏంచేస్తున్నారనిన నిలదీశారు. కాలువలు ఆక్రమణలకు గురవుతున్నందు వల్ల రూరల్‌తో పాటూ తోటపల్లిగూడూరు, ఇందుకూరుపేట రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులు ఐక్యంగా ఉండి పోరాటం చేశేందుకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. వివిద మండలాల రైతు నాయకులు పాల్గొన్నారు.

ఆర్మీలో ఎంపికకై ఉచిత శిక్షణ

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 16 ప్రభాతవార్త నెల్లూరులో జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో జిల్లాకు చెందిన యువత అధిక సంఖ్యలో ఎంపికయ్యేందుకై యువతకు ఉచితంగా ముందస్తు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్ద (డిఆర్‌డిఏ) ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకున్నవారికి ఆధాని స్కిల్ ట్రైనింగ్ సెంటర్, కృష్ణపట్నం గ్రామం. ముత్తుకూరు మండలంలో బోజన వసతితో కూడి ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణా సమయంలో వీరికి పౌష్టికాహారంతోపాటు ఆర్మీకి సంబంధించిన వ్యాయామాలు మరియు ట్రైనింగ్ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందన్న పీడీ జిల్లాకు చెందిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9849913074, 880160571 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఎస్.సి.సి అభ్యర్ధులకు వార్షిక శిక్షణ శిబిరం

కొడవలూరు ఆగష్టు 16 ప్రభాతవార్త: కొడవలూరు మండలం, రామన్నపాళెం గ్రామంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్.సి.సి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు శక్షణా శిభిరం కమాండెంట్ వినయ్ రామచంద్రన్ సారధ్యంలోనిర్వహించ బడుతున్నవి అని ఎన్.సి.సి అధికారి గుండాల నరేంద్ర బాబు తెలిపారు. ఎన్.సి.సి అధికారులు గుండాల నరేంద్ర బాబు, షేక్. ఖాధర్ బాష, పెంచలయ్య, నాగమోహన్, విద్యాసాగర్, షిప్ మోడలింగ్ శిక్షకులు రామన్, పిఐ స్టాఫ్ సుశీల్ కుమార్, సమోటా, అప్పారావు, ఈశ్వర్‌రావు, ఎన్‌సిసి అభ్యర్ధులు, కొడవలూరు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 16 ప్రభాతవార్త ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహేష్ శిక్షణలో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌కు వచ్చారు. చిత్తూరుజిల్లా నగిరికి చెందిన ఈయన తాజాగా డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. శిక్షణలో భాగంగా కలెక్టరేట్‌కు వచ్చిన మహేష్‌కు కలెక్టరేట్ పరిపాలనాధికారి షఫీమాలిక్ కలెక్టరేట్‌లోని విభాగాలు...ఆయా విభాగాలు నిర్వహించే విధుల గురించి వివరించారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ లక్ష్యం

ముత్తుకూరు,ఆగస్టు16,ప్రభాతవార్త: పేదలకు సంక్షేమపదకాలు అందించడమే ప్రభుత్వం అక్ష్యమని వ్యవసాయశాఖామంత్రి కాకాని.గోవర్ధనరెడ్డి అన్నారు.మంగళవారం ముత్తుకూరు మండలంలోని ఈపూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.వాలంటీర్ల ద్వారా ప్రతిఇంటికి వెళ్లి అర్హులైన వారికి సంక్షేమపదకాలు అందుతున్నాయా ఏవైనా సమస్యలు వున్యాయా అని అడిగితెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనలో అబివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు.రాష్ట్రం ఆర్ధికలోడు ఉన్నప్పటికి రాజీపడకుండా పదకాలు అమలుచేసి ప్రజల మన్ననలను పొందుతున్నారు.రాష్ట్ర చరిత్రలోనే సచివాలయ వ్యవస్త నూతన అద్యాయమన్నారు.ఈవ్యవస్తవల్ల ఆయా గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వీలుగా వుంటుందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ఎక్కడలేని విదంగా అభివృద్ధిపనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడకు వెళ్ళినాసరే ప్రజలు వై.సి.పికి బ్రహ్మరదం పడుతున్నారన్నారు. మండలకన్వీనర్ మెట్టా.విష్ణువర్ధనరెడ్డి,వై.సి.పి సీనియర్‌నాయకులు అనంత రాజవేణుగోపాలరావు, మండల వై.సి.పి యూత్ అద్యక్షుడు దువ్వూరు. తేజారెడ్డి, స్తానిక సర్పంచ్ అనంతరాజు సాయిశసిదర్,లింగారెడ్డి,సుజీవన్‌రెడ్డి,తయిదుపాటి. వీరరాఘవయ్య,నెట్రంబాక.నాగేశ్వరరావు,ఉడతా.వ మురళీకృష్ణ పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లపై అధికారులతో సమీక్ష

నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 16, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి ఈ నెల 31వ తేది లోపు అన్ని రకాల పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ డి.హరిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను, కొళాయి పన్ను, ఖాళీ స్థలం పన్నుల వసూళ్లపై రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో కృషి చేసి ఉన్నత ఫలితాలను సాధించాలని సూచించారు. ఇప్పటివరకు పన్నులు జారీ చేయని వారిని గుర్తించి వెంటనే సంబంధిత పన్ను నోటీసులను జారీ చేసి వసూళ్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. వివిధ విభాగాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను నిర్దిష్ట కాలం లోపు పరిష్కరించాలని, గడువు దాటితే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం అడ్మిన్ కార్యదర్శుల పన్ను వసూళ్లపై స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని, సచివాలయం విధి నిర్వహణ సమయంలో ప్రతి ఒక్క కార్యదర్శి కార్యాలయంలోనే ఉండేలా తనిఖీలు నిర్వహించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. సచివాలయ కార్యదర్శులు అంతా క్రమం తప్పకుండా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్‌ను ధరించేలా స్పెషల్ ఆఫీసర్లు సచివాలయాలను తరచుగా తనిఖీలు నిర్వహించి పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటి కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ విభాగం అధికారులు పాల్గొన్నారు.

రూరల్‌లో శరవేగంగా రహదారుల నిర్మాణం

నెల్లూరురూరల్, ఆగష్టు16 ప్రభాతవార్త రూరల్ పరిధిలో శరవేగంగా రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. 20వడివిజన్ స్థానిక ఇస్కాన్‌సిటి వద్ద మంగళవారం మేయర్ స్రవంతిజయవర్ధనతో కలసి స్థానిక రహదారి పనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్‌లో ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఎన్నికల వేళ మాత్రమే రాజకీయాలని, ఎన్నికలు ముగిసిన అనంతరం పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపట్టి పూర్తిచేస్తున్నామన్నారు. తద్వారా ప్రజలకు మేలు చేకూర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ఆయా కాలనిల అభివృద్ధి కోసం కమిటిలుగా ఏర్పడాలని సూచించారు. స్థానికులు ఒక్క తాటిపై నిలబడితే అధికారులు, ప్రజాత్రినిధుల మధ్య సత్సంబంధాలు ఏర్పడడం ద్వారా అభివృద్ధి పనులు వేడవంతం కాగలవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ్యకరమైన విమర్శలను స్వీకరిస్తామని, తద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుంటుందని వివరించారు. బిడ్డల చదువులు, జీవనోపాధి తదితరాల నిమిత్తం కాపురాలు ఉండేందుకు రూరల్ ప్రాంతం అనుకూలం కావడంతో నానాటికీ గ్రామీణ ప్రాంతం విస్తరిస్తోందన్నారు. అలా విస్తరిస్తోన్న కాలనిలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. స్థానిక కార్పోరేటర్ చేజర్ల మహేష్‌బాబు అధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో బిసినేత నూనె మల్లికార్జునయాదవ్, నగర మహిళా అధ్యక్షురాలు చేజర్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

పశుసంవర్ధకశాఖ అధికారులకు పురస్కారాలు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 16 ప్రభాతవార్త ఆజాదీ కాగా అమృత్ మహోత్సవాలు పురస్కరించుకొని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులకు ఆరు పురస్కారాలు అందజేసింది. రాష్ట్రంలోని ఉభయగోదావరి జిల్లాలు, నెల్లూరుజిల్లాలలో సంబవించిన వరదల సమయంలో అత్యుత్తమ సేవలందించిన పశుసంవర్ధకశాఖ అధికారులు ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు పురస్కరించుకొని ఈ పురస్కారాలు అందజేశారు. జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, కందుకూరు ఉప సంచాలకులు డాక్టర్ కేసీహెచ్‌వీచంద్రశేఖర్, ఆత్మకూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.జయచంద్ర, పెనుబల్లి గ్రామీణ పశువైద్యశాలకు చెందిన పశువైద్యులు డాక్టర్ ఏ.రామచంద్రారెడ్డి, వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాసులు, శ్రీపురంధరపురం రైతుభరోసాకేంద్ర పశుసంవర్ధక సహాయకులు వి.మనోజ్‌కుమార్‌లు ఈ పురస్కారాలు అందుకున్నారు. మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక-మత్స్యశాఖామంత్రి సిదిరి అప్పలరాజు, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య, పశుసంవర్ధకశాఖ సంచాలకులు డాక్టర్ అమరేంద్రకుమార్‌లు ఈ పురస్కారాలను జిల్లాకు చెందిన అధికారులకు అందజేయడం గమనార్హం.

వేడుకగా శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు ప్రారంభం

నెల్లూరురూరల్, ఆగష్టు16 ప్రభాతవార్త నగరంలోని ఎసిస్టేడియంలో తిరుమల తిరుపతి దేవస్థానములు, విపిఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తోన్న శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు మంగళవారం వేడుకగా ప్రారంభమయ్యాయి. శ్రీవారి నిత్యసేవలు, కైంకర్యాలను సమాన్య ప్రజానీకానికి ఉచిత దర్శనభాగ్యం కల్గించే ఉద్దేశ్యంతో చేపట్టిన వైభవోత్సవ కార్యక్రమం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. శ్రీవారి వారోత్సవాలు, సేవలు, కైంకర్యాలు ఒకే వేదికపై దర్శించుకునే మహద్భాగ్యానికి నగరంలోని ఎసిస్టేడియం వేదికగా మారింది. భక్తులు తొలిరోజు సుప్రభాత వేళ విరివిగా శ్రీవారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించి తరించారు. శ్రీవెంకటేశ్వర దివ్య దర్శన ఆధ్యాత్మిక ఆనుభూతిని భక్తులందరికీ అందివ్వాలన్న సంకల్పంతో మొదలయిన వైభవోత్సవాలకు సింహపురి సీమలో భక్తులు అసంఖ్యాకంగా తరలివస్తున్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా ఇప్పటికే విరివిగా ఏర్పాట్లు జరిగాయి, భక్తులు ప్రశాంత వాతావరణంలో శ్రీవారిని దర్శించుకుని తరించేలా క్యూలైన్లను తీర్చిదిద్దారు. ఉత్సవాల్లో మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ సుప్రభాతసేవ, తోమాలసేవ, కొలువు, అర్చన, నివేదన, శాత్తుమొర, అష్టదళపాద పద్మారాధన, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణసేవ, వీధి ఉత్సవం, కైంకర్యం, ఏకాంతసేవ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సుప్రభాతసేవ, తోమాలసేవ, కొలువు, అర్చన, నివేదన, శాత్తుమొర, సహస్ర కలశాభిషేకం, వీధి ఉత్సవం, కైంకర్యం, ఏకాంతసేవ కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులు అధికసంఖ్యలో శ్రీవారిని దర్శించుకుని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని రాజ్యసభసభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వేమిరెడి ప్రభాకరరెడ్డి, ఎల్ఎసి ఎస్వీ టెంపుల్ అధ్యక్షులు వేమిరెడి ప్రశాంతిరెడ్డి, కార్యనిర్వహణాధికారి ఎ.వి.ధర్మారెడ్డి కోరారు.

శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కాకాణి: రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి వైభవోత్సవాల్లో భాగంగా వసంతోత్సవంలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైభవోత్సవాలను ఐదు రోజులపాటూ వేడుకగా నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు విరివిగా దేవదేవుని దర్శించుకుని తరించాలని కోరారు, ఏడేళ్ళ తరువాత ఉత్సవాలను నగరంలో ఏర్పాటు చేశేందుకు కృషి చేసిన వేమిరెడ్డి దంపతులను ఈసందర్భంగా అభినందించారు.

ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం: వైభవోత్సవ ప్రాంగణంలో టిడిపి పౌరసంబంధాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీవారి ఫోటో ఎగ్జిబిషన్‌ను టిటిడి ఇ.ఓ ఎ.వి.ధర్మారెడ్డి మంగళవారం సాయంత్రం రాజ్యసభసభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వేమిరెడి ప్రభాకరరెడ్డితో కలసి ప్రారంభించారు. అనంతరం గోపూజశాలను పరిశీలించారు. అనంతరం శ్రీవారి సహస్రదీపాలంకరణ సేవలో వారు పాల్గొన్నారు. గోమహత్యం, దేశవాళీ ఆవుల పెంపకం, ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులతో శ్రీవారికి నైవేద్యం, పెరుగుతోన్న శ్రీవారి భక్తుల సంఖ్య, విద్యుత్ కార్లు తదితర శ్రీవారి వివిద సేవలు తెలియజేశే ఫోటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

గుర్తు తెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి

కావలి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త: కావలి రూరల్ మండలం గౌరవరం జాతీయ రహదారిపై గుర్తు తెలియని కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో కావలి పట్టణ మల్లారెడ్డితోటకు చెందిన మొగల్లపల్లి కామేశ్వరరావు(58) అక్కడికక్కడే మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. మొగలపల్లి కామేశ్వరరావు తన భార్య చంద్రకళ, ఇద్దరు పిల్లలతో కలిసి సోమవారం ఉదయం 10 గంటలకు జొన్నవాడ దర్శనానికి వెళ్లారు. దర్శనం చేసుకొని రాత్రి 7 గంటలకు నెల్లూరు వెళ్లారు. అక్కడి నుంచి కావలికి బయలుదేరారు మార్గమధ్యంలోని గౌరవరం జాతీయ రహదారిపై వున్న దాబా ఎదురుగా కారును పార్కు చేశారు. ముందు కామేశ్వరరావు భార్య, పెద్దకుమారుడు లక్ష్మీశ్రీధర్ రోడ్డు దాటారు. వెనుక కామేశ్వరరావు, రెండో కుమారుడు సాయిగుప్త రోడ్డు దాటుతుండగా నెల్లూరు వైపు నుండి ఒంగోలుకు వెళ్తున్న గుర్తు తెలియని కారు అతివేగంగా వచ్చి కామేశ్వరరావును బలంగా ఢీకొట్టింది. కామేశ్వరరావుకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒక్కసారి పగిలిపోద్ది అంటే...మేము వందసార్లు అనగలం !

కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ నేతలకు పగిలిపోద్దని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పదేపదే అనడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని, ఆయన అన్న మాట మేము వందసార్లు అనగలమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్యే వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడుతూ హెచ్చరికలు చేశారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలేపాటి సుబ్బానాయుడు తనదైన శైలిలో మాట్లాడారు. గడపగడపకు తిరుగుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని ఇటీవల బట్లదిన్నె గ్రామంలో గ్రామస్తులు ఆయనను చుట్టుముట్టి నిలదీయడం జరిగిందన్నారు. రోడ్డు వసతి సరిగా లేదని గ్రామస్తులు ఎమ్మెల్యేని ప్రశ్నించడం జరిగిందన్నారు. ఆయనకు ఓట్లు వేసిన ఓటర్లను పగిలిపోద్ది...నోర్మూసుకో అని ఎమ్మెల్యే అనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆయన అన్న మాట ఆ ఓటర్లు తిరిగి అడిగి వుంటే ఆయన పరిస్థితి ఏమిటన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ నేతల్ని పగిలిపోద్ది అని ఎమ్మెల్యే చేయి చూపిస్తూ పదేపదే అనడం వల్ల తాము సమాధానం చెప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగకుండా బీద రవిచంద్ర అడ్డుపడుతున్నాడని వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా వుందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మహనీయుల గొప్పతనం, వారు చేసిన త్యాగాలు చెప్పాల్సిన ఎమ్మెల్యే రాజకీయ ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని మాలేపాటి ప్రశ్నించారు. అభివృద్ధి చేస్తున్నామని మాయమాటలు చెప్పడం ఈ ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. ఏఏ గ్రామాలలో ఏఏ పనులు చేశారో చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. కావలి నియోజకవర్గంలో ఎఐఐపి నిధుల క్రింద మంజూరైన రోడ్లకు మూడేళ్ళ క్రితం టెండర్లు పూర్తయి అన్ని పనులు జరుగుతున్నా ఒక్క కావలి మండలంలోనే ఎందుకు మొదలు పెట్టలేదని ఎమ్మెల్యేని ప్రశ్నించారు. తుమ్మలపెంట రోడ్డు, బట్లదిన్నె రోడ్డు అభివృద్ధికి దేశం నేతలు అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యే చెప్పడం బాధ్యతారాహిత్యమన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు దగ్గర వుంటారని ఈ రోడ్లకు శంఖుస్థాపనలు చేసి పూర్తి చేయాలని మాలేపాటి సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ పాలనలో కావలి నియోజకవర్గంలో మంజూరైన పనులే జరుగుతున్నాయని మాలేపాటి చెప్పారు. వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి చేశారో ఎమ్మెల్యే చెప్పాలని మాలేపాటి సవాల్ చేశారు. కావలి ఎమ్మెల్యేకి నిద్రలో కూడా టిడిపి నేతలే కనపడుతున్నారని ఎద్దేవ చేశారు. రానున్న ఎన్నికలలో ప్రజలు తీర్పు చెప్పేందుకు సిద్ధంగా వున్నారన్నారు. ఒక శాసనసభ్యుడుగా ఎలా ప్రజలతో మాట్లాడాలో నేర్చుకోవాలని మాలేపాటి తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, టిడిపి సీనియర్ నేత గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, ఏగూరి చంద్రశేఖర్, పోతుగంటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

లింగసముద్రం, ఆగష్టు 16, ప్రభాతవార్త : మండలంలోని చిన్నపవని- ముత్యాలపాడు సచివాలయాలను ఎంపీడీఓ కే.శ్రీనివాసులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలన్నారు.

పెండ్లి కుమార్తెను ఆశీర్వదించిన ఇంటూరి

లింగసముద్రం, ఆగష్టు 16, ప్రభాతవార్త : లింగసముద్రం మండలం అంగిరేకుల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ముప్పరాజు వెంకటేశ్వర్లు కుమార్తె పావని వివాహం సందర్భంగా మంగళవారం ఆత్మీయ విందు కార్యక్రమం జరిగింది. టీడీపీ కందుకూరు నియోజకవర్గ ఇంఛార్జీ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై పెండ్లి కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు శిఖాకొల్లు బాబు, స్థానిక నాయకులు అల్లం సుబ్బారావు, ముప్పరాజు మురళి, అల్లం మాధవ, మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నాయకులు కామినేని ప్రసాదు, గొర్రెపాటి సాంబయ్య, బోయినపల్లి వెంకటేశ్వర్లు, సోంపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లను కూల్చడం అన్యాయం

నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 16, ప్రభాతవార్త: నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని మైపాడు గేట్, జాఫర్‌సాహెబ్ కాలువ ప్రాంతంలో ఎటువంటి ప్రత్యామ్నాయం చూపించకుండా నిరుపేదల ఇళ్లను అర్ధరాత్రి కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆర్‌పిఐ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ మాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ఉన్న ఆర్‌పిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైపాడు గేట్, జాఫర్‌సాహెబ్ కాలువ కట్ట మీద ఉన్న ఇళ్లను కూల్చడం అన్యాయమని సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌పై మండిపడ్డారు. మాజీ మంత్రి అనిల్‌కుమార్ ప్రతిపక్షంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రైలు కట్టల పక్కన కాలువ కట్టల మీద ఏ ఇల్లు కూల్చినా పరుగెత్తుకుంటూ వెళ్లి అక్కడ కూర్చొని అధికారులను అడ్డుకునే వారని వివరించారు. అయితే ఇప్పుడేమో అధికారంలోకి వచ్చాక ఆ పరుగు ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మేము ఇల్లు కోల్పోయిన వాళ్ల దగ్గరికి విచారింపుకి అక్కడికి వెళ్తే అక్కడ భారీ స్థాయిలో పోలీసులు బలగాలను పెట్టి అడ్డుకున్న వాళ్లని అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మైపాడు గేట్ సమీపంలో ఇళ్లు కూలుస్తుంటే అక్కడి సమస్యకు రాకుండా, 13వ డివిజన్‌లో బలిజపాళెంలో పర్యటిస్తూ అక్కడ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని మరీ పరిష్కరిస్తానడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇల్లు కోల్పోయిన వాళ్లకి ప్రత్యామ్నాయం చూపకుంటే ఇల్లు కోల్పోయిన వాళ్లందరినీ మాజీ మంత్రి అనిల్ ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరికొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్ళఫారం నిర్మాణాన్ని ఆపండి

రోడ్డెక్కిన ఎన్.బి.పల్లి వాసులు

వరికుంటపాడు,ఆగస్టు16,ప్రభాతవార్త: తమ గ్రామ సమీపాన అనుమతులు లేకుండానే అక్రమంగా కొంతమంది వ్యక్తులు రాజరీయ అండదండలతో కోళ్ళఫారం చేపట్టారంటూ మంగళవారం మండలంలోని నల్లబోతులవారిపల్లి వాసులు ధర్నాచేపట్టారు.ఫరం నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తులందరూ ఏకమై పనిజరుగుతున్న చోటుకువెళ్ళి మీకెవరు అనుమతిచ్చారంటూ యజమాని నిలదీశారు.ఫారం నిర్మాణంవల్ల గ్రామంలో అంటువ్యాదులు వచ్చే అవకాశం వుందని అలాగే అనేక సమస్యలు తలెత్తే అవకాశం వుందని కాబట్టి వెంటనే పనులు ఆపాలని వారు కోరారు.కోళ్ళఫారం నిర్వాహకులు సైతం మీరేంచేసుకుంటారో చేసుకోండంటూ నిర్మాణాన్ని ఆపేదిలేదని అనడంతో వివాదం చోటుచేసుకుంది.గ్రామస్లులు ఫారం సమీపంలో రహదారిపై నిరసనకుదిగారు.ఎన్నిరోజులైనా నిరసన చేస్తామని గ్రామపంచాయతీ సైతం ఈకోళ్ళఫారానికి వ్యతిరేకంగా తీర్మానం చేసివున్నారని మరియు అదికారులకు సైతం దీనిని ఆపమని అనేకమార్లు విన్న వించుకున్నామని తమకు న్యాయం జరగలేదన్నారు.అదికారలు వచ్చి న్యాయంచేసేవరకు ఇక్కడే దీక్షచేస్తామని కూర్చున్నారు. స్పందించిన అదికారులు.గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజలు చేపట్టిన నిరసన విషయంలో ఎం.పి.డి.ఒ,తహసిల్‌దార్‌కు తెలియజేయడంతో వెంటనే మండల అదికారులు ఎన్.బి పల్లికు తరలివచ్చి పూర్తిస్తాయిలో విషయం తెలుసుకొని కోళ్ళఫారం నిర్మాణంవల్ల ఇబ్బందులు పడతారన్న విషయాన్ని గుర్తించారు.తహసిల్‌దార్ అబ్దుల్‌హమీద్,ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావులు మాట్లాడుతూ నిర్మాణంచే పట్టడానికి ఎలాంటి అనుమతులు లేవని నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపడతామన్నారు.దీనిపై పూర్తిస్తాయిలో న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకున్నారు.

ప్రసన్నకు బ్రహ్మరథం పట్టిన ముదివర్తిపాలెం ప్రజలు

ఇందుకూరుపేట ఆగష్టు 16 ప్రభాతవార్త: ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాళెం గ్రామంలో గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేకి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొని ఎండని లెక్క చేయకుండా ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు లబ్దిచేకూర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.రైతు భరోసా కేంద్రం ద్వారా యంత్రసేవా పథకం కింద వరికోత మిషన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముదివర్తిపాళెం గ్రామ మహిళలు కర్పూర హారతులతో ప్రసన్నకుమార్‌రెడ్డిని దీవించి బ్రహ్మరథం పట్టారు.డిఎల్‌డిఎ చైర్మన్ విజయ్‌కుమార్ మాట్లాడుతు ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈరైతు భరోసా కేంద్రాల ద్వారారైతులకు సబ్సిడితోట్రాక్టర్లు,వరికోత మిషన్లు, అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఇందుకూరుపేట కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి,స్థానిక సర్పంచ్,ఎంపిటిసి సభ్యులు,మండల వైసిపి నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గౌతులచ్చన్న ఆశాయాల కొరకు పాటుపడాలి

నెల్లూరుటౌన్,ఆగస్టు 16 ప్రభాతవార్త: బలహీన వర్గాల ఆశాజ్యోతి,గీతకార్మికుల ఆరాధ్య దైవం డాక్టర్ సర్ధార్ గౌతు లచ్చన్న ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సంయుక్త రాష్ట్రాల బి.సి.సమాఖ్య,బిసి జనసభ గౌరవాధ్యక్షులు ఉదయగిరి నరసింహులుగౌడ్ పేరో కొన్నారు.లచ్చన్న బ్రిటీష్ పాలనలో శ్రీకాకుళం జిల్లా పలాసలో అధికార అజ్ఞాలను ఉల్లగించి ఆలిండియా రైతు మహాసభ నిర్వహించడం ఆసభకు పంజాబ్,ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్,కేరళ రాష్ట్రాల నుంచి లక్షల మంది రైతులు తరలివచ్చి పాల్గొన్నారన్నారు.ఇచ్చాపురం నుంచి మద్రాసు వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలపై పోరాడిన మహనీయుడన్నారు.గీతకార్మికుల సమస్యల కొరకు అహర్నిశలు పాటుపడిన వ్యక్తి గౌతులచ్చన్న అని అన్నారు.ఈసంధర్భంగా గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కనకట్ల రఘురామం ముదిరాజ్,జిల్లా గౌడసంఘం అధ్యక్షులు మన్నెం సుబ్రమణ్యం,పొట్టపల్లి శ్రీరాములుగౌడ్,అన్నాబత్తిన కృష్ణగౌడ్,చల్లా రమేష్‌గౌడ్,రత్నబాబు,మస్తానయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బి.సిల అభివృద్ధికి పాటుపడ్డ వ్యక్తి లచ్చన్న

నెల్లూరుటౌన్,ఆగస్టు 16 ప్రభాతవార్త: సర్ధార్‌గౌతు లచ్చన్న బిసిల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేశారని సీమాంధ్ర బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకయ్య అభిప్రాయ పడ్డారు.నెల్లూరు నగరంలోని సీమాంధ్ర సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర సమరయోధులు సర్ధార్ గౌతులచ్చన్న 114వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈసంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా సర్ధార్ గౌతులచ్చన్న త్యాగాలను స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో కె.జ్ఞానేంద్ర, కె.లక్ష్మణరాజు,కె.సెంథిల్‌కుమార్,ఆర్.మనోహార్, కె.జయరామరాజు,పి.విజయకుమార్,ఓ.మాధవరాజు,ఎస్.చంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డి సేవలు ప్రశంసనీయం

బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త: రిటైడ్ ఇండియన్ ఎయిర్‌పోర్స్ అధికారిగా బిసి వెల్ఫేర్ సంక్షేమాధికారిగా,ఆద్యాత్మికవేత్తగా, అనేక అవార్డు అందుకుని పలువురు ప్రశంసలు పొందిన కామసాని కృష్ణారెడ్డిని శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించా రు.ఈ సందర్భంగా శ్రీవివేకానందస్కూల్ కరస్పాండెంట్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతు కృష్ణారెడ్డి వ్యక్తులు నేటి తరానికి ఆదర్శప్రాయులని ఆయన కొనియాడారు. ఆయన చేసు న్న ఆధ్యాత్మిక సేవలు ,ఆయన సందేశాలు అద్భుతమని కొనియాడారు.ఆయనకు పిఠాపురంలో అంతర్జాతీయ ఆధ్యాత్మిక సామాజిక సేవా పురస్కారం అందుకున్న మొదటి వ్యక్తి మన కృష్ణారెడ్డి కావడం మనకు గర్వకారణమని కొనియాడారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించి పూల వర్షం కురిపించారు.పిల్లలకు ఆయన ఆశీర్వాదాలు అందించారు.

ఓపీఎస్ సాధనకై మిలియన్ మార్జ్ పోస్టర్ల ఆవిష్కరణ

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 16 ప్రభాతవార్త: పాత పెన్షన్ సాధనకై ఏపిసీపీఎస్‌ఈఏ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించతలపెట్టిన మిలియన్ మార్చ్‌కు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ మంగళవారం నెల్లూరులో జరిగింది. ఏపీసీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షులు ఈ.ధనరాజ్, ఎంటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.సురేష్‌బాబు తదితరులు పోస్టర్లను ఆవిష్కరించారు.

ఘనంగా ఏపిజిఈఎఫ్ గుర్తింపు దినోత్సవం

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 16 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఈఏ) గుర్తింపు దినోత్సవ వేడుకలు మంగళవారం నెల్లూరులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపిజిఈఏ రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర అడ్వైజరీ కమిటీ చైర్మన్ చొప్పా రవీంద్రబాబు, ఏపిజిఈఏ జిల్లా అధ్యక్షులు ఏనుగు రమణారెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2010లో స్థాపించబడ్డ ఏపిజిఈఏ అంచెలంచెలుగా బలపడుతూ 2019లో ప్రభుత్వ గుర్తింపు పొందిందన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల కోసం ధృడంగా పోరాడే సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఒక్కటనేనన్నారు. కాగా ఈ కార్యక్రమంలో గ్రామ-వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బషీర్, ఏపీజీఈఏకి చెందిన తాలూకాల అధ్యక్షకార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త: ఎపి మున్సిపల్ వర్కర్స్ నెల్లూరు జిల్లా యూనియన్ నూతన కమిటీని ఇటీవల కందుకూరులో జరిగిన జిల్లా 2వ మహాసభలో ప్రకటించిందని ఈ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మల్లి అంకయ్య తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన కమిటీ వివరాల్ని వెల్లడించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా కాకుమాని రమణమ్మ, గౌరవాధ్యక్షులుగా మల్లి అంకయ్య, ఉపాధ్యక్షులుగా సి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా గుంజి కిషోర్‌లు ఎంపికయ్యారన్నారు.అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జంగం నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా హజరత్తయ్య, మునీర్‌బాషా, కృష్ణయ్య, ఎండ్లూరి ఆదినారాయణ, ఏసిపోగు ప్రభావతి, బండారు రాజేష్, తన్నీరు రమాదేవి, జలదంకి బాబు, ఆర్.సి.మాలకొండయ్య, సునీల్, ఆలూరి రమేష్, జడ ఈశ్వరమ్మ, పరుసు మహేష్, మరో 19 మందితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మున్సిపల్ కార్మికులకు ఎటువంటి సమస్యలు ఏర్పడినా వారికి అండగా వుంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడతామని తెలిపారు.

సర్దార్ గౌతులచ్చన్న ఆశయాల బాటలో టిడిపి

కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త: స్వాతంత్ర సమరయోధులు సర్దార్ గౌతులచ్చన్న సిద్ధాంతాలు, ఆశయాల్ని తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుందని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. మాలేపాటి నాయకత్వంలో మంగళవారం కావలిలో సర్దార్ గౌతులచ్చన్న 113 జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై వున్న గౌతులచ్చన్న విగ్రహానికి టిడిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. స్వాతంత్రోద్యమ పోరాట వీరుడుగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు గౌతులచ్చన్న అని కొనియాడారు. గాంధీజీ ఉప్పుసత్యాగ్రహ పిలుపుకు ఆకర్షితుడైన గౌతులచ్చన్న ఉద్యమాన్ని నడిపారన్నారు. రాత్రి వేళలలో పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కల్పించిన మహానుభావుడన్నారు. ఆయనను స్మరించుకోవడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఏగూరి చంద్రశేఖర్, రాష్ట్ర యువత విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్‌కుమార్, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, మహిళా విభాగం పట్టణ ఉపాధ్యక్షురాలు అమరజ్యోతి, టిడిపి నేతలు పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, శానం హరి, ఏటూరి శివ, గుండ్లపల్లి రమణయ్య, కోసూరి వెంకటేశ్వర్లు, ఉప్పాల వెంకయ్య, బూచి రవి, గొట్టిపాటి కొండపనాయుడు, గొట్టిపాటి రంగయ్య, ఉప్పాల మాలకొండయ్య, ఉప్పాల శ్రీను, తుళ్లూరు వెంకట రమణయ్య, మోర్ల సురేష్ గౌడ్, జంపాని వంశీ, తుళ్ళూరు సుధాకర్, ఆలపాక రవి, మల్లు రవి, యం.శ్రీనివాసులు, మల్లి రమణయ్య, ఇనగంటి అనిల్, కోవూరు వెంకట నారాయణ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయం

అనంతసాగరం,ఆగస్ట్16,ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అనంతసాగరం మండలం మంచాలపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిన ఆయన గడపగడపకు వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రనభ్రువ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆయన ఆరాతీశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలసి ప్రజల సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక పేదరికమేప్రమాణికంగా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా కుల,మత, రాజకీయాలకతీతంగా గడపగడపకు సంక్షేమ పథకాలు చేరుస్తున్నారని ఆయన వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని పరిశీలించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రావూరు వెంకటసుబ్బారెడ్డి, మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ, వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమయ్యేందుకే గడపగడపకు మన ప్రభుత్వం

బిట్రగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రజలతో మమేకమయ్యేందుకే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం ముంగమూరు గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారికి ఏ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి వివిధ పథకాల రూపేణ అందిన సాయంపై సంతృప్తికరంగా వుందా అని ప్రశ్నల వర్షం కురిపించారు.అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైందని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాల్ని 90 శాతంకు పైగా అమలు చేయడమే కాకుండా ఎన్నికలలో వాగ్దానం చేయనవి కూడా ముఖ్యమంత్రి కొత్త పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అయితే రెండు సంవత్సరాల పాటు రాష్ట్రంలో కరోనా పరిస్థితులు కారణంగా ఎవరు ఎక్కడా తిరిగే పరిస్థితి లేనందున ఈ పథకాలు సక్రమంగా క్షేత్ర స్థాయిలో అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షణ లేనందున స్పష్టత కొరవడిందన్నారు. ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొనడంతో వార్డు సభ్యుడు నుండి శాసనసభ్యుడు వరకు ప్రతి గడపకు వెళ్లి ఇంకనూ ఎవరికైనా అర్హత వుండి పథకాలు ఎందుకు అందడం లేదో స్వయంగా అధికారులను వెంట పెట్టుకొని పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే ప్రతి సచివాలయ పరిధిలో ప్రజల కోరిక మేరకు వారు కోరుకున్న పనికి పది లక్షల రూపాయల నిధులు తక్షణమే మంజూరు చేస్తామన్నారు. అంతేకాకుండా నియోజకవర్గానికి కూడా రెండు కోట్ల రూపాయల నిధులు ముఖ్యమంత్రి మంజూరు చేశారని మేజర్ పనులకు వాటిని వినియోగిస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి వైసిపి రెండు కళ్లు లాంటివని ఆయన చెప్పారు. ముంగమూరులో జరిగిన కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, ఎంపిటిసి, గ్రామ సర్పంచ్, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు, మండల కోఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్, మాజీ ఎంపిటిసి మేకల శ్రీనివాసులు, వైసిపి నేతలు గందూరు శ్రీనివాసులు, కోతల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌతులచ్చన్న 133వ జయంతి వేడుకలు

కావలి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధులు, బిసి నాయకులు సర్దార్ గౌతులచ్చన్న 133వ జయంతి వేడుకలు కావలి గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. కావలి ట్రంకురోడ్డులో ఎంపిడివో కార్యాలయం ఎదురుగా వున్న స్వర్గీయ సర్దార్ గౌతులచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ గౌతులచ్చన్న గాంధీజీ అడుగుజాడలలో నడిచి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని స్వా తంత్ర్యం కోసం పాటుపడ్డారన్నారు. ఆయన బడుగు, బలహీనవర్గాల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేశారన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని ఆ మహానుభావుడుని స్మరించుకోవడం ఎంతో సంతోష మన్నారు. అందరు గౌతులచ్చన్న అడుగుజాడలలో నడవాలని కోరారు. కావలి పట్టణ గౌడ సంఘం అధ్య క్షులు సూరగాని శ్రీనివాసులు గౌడ్, కావలి డివిజన్ కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, పట్టణ ఉపా ధ్యక్షులు తుళ్ళూరు శ్రీనివాసులు గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు జంపాని వంశీగౌడ్, మోర్ల సురేష్ గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షులు ఉప్పాల లక్ష్మిప్రసాద్ గౌడ్, కావలి రూరల్ మండల కార్యదర్శి జంపాని పరమే శ్వరరావు గౌడ్, పరుచూరి మాలకొండలరావు గౌడ్, గుడిపల్లి ప్రసన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హర్ ఘర్ తిరంగా ర్యాలీ

కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 200 మీటర్ల జాతీయ జెండాను చేబూని పురవీధుల్లో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్తులు, విద్యా ర్థులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : రైతులు పడుగుపాడు సహకార వ్యవసాయ సొసైటీ అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. స్థానిక శాంతినగర్‌లోని సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కొరకు ఏర్పాటు చేసిన బ్యాంకు ద్వారా ఇప్పటికే 1.5 కోట్ల మేర రైతులకు రుణాలు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉద్యోగస్తులకు, రైతులకు 10 లక్షల మేర గృహ రుణాలు కూడా అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. సొసైటీ ప్రాంగణంలో మరమ్మతులో ఉన్న గోదామును తీసివేసి 20 లక్షల వ్యయంతో నూతన గోదాము నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు జి. జనార్ధన్, ఏ. ప్రసాద్‌లు ఉన్నారు.

జలజీవన్ మిషన్‌పై ప్రత్యేక సమీక్ష

కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటింటికీ మంచినీటి కుళాయి ఇవ్వాలన్న ఉద్దేశంతో జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ తెలిపారు. కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థలు సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా ఈ పథకంపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని స్వచ్ఛంద సంస్థలకు తమవంతు సహకారం అందించాలన్నారు. ఈ పథకం కింద చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు వినయ్,హరికృష్ణ, హజరత్‌లు జగదీష్‌తో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

చేగు దేవిప్రసాద్‌ను పరామర్శించిన మాలేపాటి

కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త కావలి పట్టణ విష్ణాలయం వీధిలోని షోలాపూర్ జువెలరీ యువ వ్యాపారవేత్త చేగు దేవి ప్రసాద్‌ను తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. ఈ షాపు అధినేత చేగు వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాలేపాటి టిడిపి నేతలతో షాపుకు వెళ్లి చేగు దేవిప్రసాద్‌ను పరామర్శించారు. టిడిపి నేతలు జ్యోతిబాబురావు, కోట రమేష్, పోతుగంటి శ్రీకాంత్, రాజా గోల్డ్ షాపు యజమాని మొగళ్ళపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని 16 గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిసెట ంట్లు తమ ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన సందర్భంగా మంగళవారం ఎంపీడీవో శ్రీహరి, ఈవోపీఆర్డీ కల్పనలకు శాలువా, బొకేలతో ఘనంగా సత్కరించారు. అధికారులు ఇచ్చిన చొరవతో ఈ పీరియడ్‌ను పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించుకున్నామని వారు తెలిపారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు

కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : కోవూరులోని కిడ్స్ వరల్డ్‌లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా చొరవ తీసుకని విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా చొరవ తీసుకోవడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైలు ఢీ .. వ్యక్తి మృతి

కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : కోవూరులోని పడుగుపాడు రైల్వే స్టేషన్ పరిధిలో మంగళవారం 176/34 కిలోమీటర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడు ఖాకీ చొక్కా ధరించి, బ్లూ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. వయ స్సు సుమారు 50 నుంచి 55 ఉండవచ్చని కావలి రైల్వే ఎస్సైతెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా మృతుని ఆచూకీ కొరకు సంప్రదించాలని ఈ స ందర్భంగా ఆయన తెలిపారు.

ఆకట్టుకున్న దేశ నాయకుల నృత్య రూపకాలు

కోవూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి నాయకుల రూపకాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల కరస్పాండెంట్ రాధికారెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు.

గ్రావెల్ మాఫియాపై చర్యలు చేపట్టాలి

వెంకటాచలం, ఆగస్టు 16, ప్రభాతవార్త: గత రెండు నెలలుగా వెంకటాచలం మండలంలో పగలు రాత్రీ తేడా లేకుండా విచ్చలవిడిగా గ్రావెల్ మాఫియా జరుగుతున్నా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోక పోవడం దారుణమని మండల టిడిపి అధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, బిజెపి అధ్యక్షుడు కుంచా శ్రీనివా సులుయాదవ్ ఆరోపించారు. అక్రమ గ్రావెల్ మాఫియాకు వ్యతిరేకంగా సర్వేపల్లి రోడ్డు నుంచి అఖిలపక్ష నేతలతో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఆందోళన నిర్వహించి తహసీల్దారు నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంకటాచలం మం డలంలో సర్వేపల్లి రిజర్వాయర్, ఈదగాలి శ్రీకాంత్‌కాలనీ, సర్వేపల్లి, రామదాసుకండ్రిగ గ్రామాల్లో గ్రావెల్ మాఫియా కొల్లగొడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటన్నారు. గ్రావెల్ మాఫియా ఇచ్చే మా మూళ్లకు అధికారులు లొంగి అటువైపు కూడా కన్నెత్తి చూసిన దాఖలాలు లేవన్నారు. సర్వేపల్లి రిజర్వా యర్‌ను ఇరిగేషన్ అధికారులకు పూర్తిగా రాసిచ్చారని, 25వేల మంది ప్రజల, రైతుల ఆస్తి అన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. చేపలవేట కోసం దిగే మత్స్యకారులు గ్రావెల్ గుంటల్లో పడి మృత్యువాత చెందుతారని, అధికారులకు ఈ విషయం తెలియదా అంటూ సూటిగా ప్రశ్నించారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు మండలంలో గ్రావెల్ మాఫియాపై చర్యలు చేపట్టే ధైర్యం లేదా అని ఆరోపించారు. ఇప్పటికే గ్రావెల్ మాఫియాపై అనేక మార్లు అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్పందించకపోవడం ఏమిటన్నారు. సహజ సంపదను కాపాడాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లొంగి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని, దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టరు, ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రావెల్ మాఫియా ఆగడాలను అరికట్టాలని, లేని పక్షంలో అఖిల పక్ష నాయకులందరితో కలిసి మండల తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అక్రమ గ్రావెల్ మాఫియాకు సహకరించిన అధికారులపై హైకోర్టులో ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి అల్లూరు ప్రసాద్‌నాయుడు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు మామిళ్లపల్లి శ్రీనివాసులునాయుడు, టిడిపి, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై బిఎల్‌వోలు ప్రత్యేక దృష్టి సారించాలి

వెంకటాచలం, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఓటర్ల జాబితాపై బిఎల్‌వోలు, సూపర్‌వైజర్లు ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దారు నాగరాజు బిఎల్‌వోలకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఓటర్ల జాబితాపై బిఎల్‌వోలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్‌వోలకు కేటాయించిన గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా ఓటరు లిస్టులో పేర్లు నమోదు, మరణించిన వారి పేర్లు తొలగింపు, మార్పులు, చేర్పులు, తప్పుల సవరణ తదితర వాటిని పూర్తి చేసి సకాలంలో జాబితాను సిద్ధం చేయలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ బిఎల్‌వోలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి విజయ్‌కుమార్, ఆర్ఐలు గణేష్,

నిరుపేదల మధ్య జనసేన సిద్ధు జన్మదిన వేడుకలు

కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త కావలి జనసేన పార్టీ నాయకులు, పవన్‌కళ్యాణ్ వీరాభిమాని యం.వి.సిద్ధు జన్మదిన వేడుకల్ని మంగళవారం నిరుపేదల మధ్య జరుపుకున్నారు. కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో నిరుపేదల సమక్షంలో సిద్ధు జన్మదిన కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. బలిజ, కాపు సంఘం అధ్యక్షులు, జనసేన నేత తోట వెంకట శేషయ్య, లాయర్ మల్లి, విద్యార్థి నాయకుడు విజయ్, జనసేన రూరల్ అధ్యక్షుడు తిరుపతి, సురేష్, చంటి, తోట సాయి, మనోజ్, దగదర్తి జనసేన మండల నేత చిన్నా, విజయ్, తరుణ్, మనోహర్, చేవూరు సాయి, ఆసిఫ్, వెంకి, జనసైనికులు పాల్గొన్నారు.

ఏరోజు అందాల్సిన పథకం ఆరోజే అందించిన చంద్రన్న

నెల్లూరు ఆగస్టు 16, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన పెళ్ళి రోజు పెళ్ళి కానుక, దురదృష్టవశాత్తు ఏవరైనా చనిపోతే, చనిపోయిన నాడే భీమా పథకాలను ఆరోజే అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీమంత్రి చంద్రబాబునాయుడుదని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి కొనియాడారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఆడబిడ్డలకు పెళ్ళిళ్ళు అయిపోయి వారికి పిల్లలు పుట్టిన తరువాత కూడా పెళ్ళి కానుకలు ఇవ్వడం లేదని మండిపడ్డాడు. దురదృష్టవశాత్తు ఏవరైనా మరణిస్తె ఆ కుటుంబం చిన్నా భిన్నం కాకుండా ఆదు కోవాలనే ఆలోచనతో చంద్రబాబునాయుడు చంద్రన్న భీమా పథకం ప్రవేశపెట్టాడని, దేశంలోనే అలాంటి పథకాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టిన ఘనుడు చంద్రబాబునాయుడన్నారు. అకస్మాత్తు మరణానికి రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు ఇచ్చేవారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏవరైనా మరణిస్తె టీడీపీ హ యాంలో చంద్రన్న భీమా కుటుంబసభ్యులందరికి వర్తిస్తె, వైసీపీ పాలనలో వైఎస్సార్ భీమా కుటుంబ యజ మానికి ఒక్కరికి మాత్రమే వర్తిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు ఏవరైనా మరణిస్తె చని పోయిన వ్యక్తి సంవత్సరీకం అయిన తరువాత కూడా భీమా ఇవ్వడం లేదని, కనీసం చనిపోయన నాడు కనీసం మట్టి ఖర్చులకు కూడా రూ.5వేలు ఇచ్చిన పాపాన ఈ ప్రభుత్వం పోవడం లేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ పథకాలను పూర్తిగా నిలిపివేశారన్నారు. పెళ్ళి కానుక పథకం అసలు ఉందో లేదో కూడా తెలియని పరిస్థితుల్లో పేద ఇంటి కుటుంబాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చనిపోయన రోజే ఆ వ్యక్తి కుటుంబానికి భీమాను, పెళ్ళి రోజు నాడే పెళ్ళి కానుకలను అందచేయాలని వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశాడు.

అనీల్ నీకు మనస్సాక్షి ఉందా

నెల్లూరు ఆగస్టు 16, ప్రభాతవార్త-వైద్యం పది రోజుల నాడు జాఫర్ కాలువ ప్రాంతవాసులకు ప్రత్యామ్నాయం చూపించి ఇళ్ళు తొలగిస్తామని చెప్పిన నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ నేడు చెప్పా పట్టకుండా ఇళ్ళను ఖాళీ చేయమని నోటీసులు కూడా ఇవ్వకుండా ఇళ్ళను కూల్చేడం దుర్మార్గమని తెలుగు దేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి మండిపడ్డాడు. మంగళవారం నగరం లోని మైపాడు గేటు, జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. స్థానికులు చెపుతున్న మాటలకు, ఆ పరిసర ప్రాంతాల దృశ్యాలను చూసి చెలించిపోయిన శ్రీనివాసులురెడ్డి వారి సామాన్లు తరలించుకునేందుకు ఒక్కో ఇంటికి, దుకాణానికి రూ.2వేలు చొప్పున వారికి అందించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ అనీల్‌కి ఓట్లేసి గెలిపించినందుకు ప్రజలను హింసిస్తూ రాక్షస పాలనకు తెరతీశాడని ధ్వజమెత్తాడు. గతంలో సాలుచింతల్లో ఇళ్ళు తొలగిస్తె చొక్కా చింపుకుని రోడ్డుమీద పడ్డ అనీల్ కుమార్ నేడు ఇక్కడ ఏలా కూల్చావని ఆయన ప్రశ్నించాడు. చరిత్రలో నెల్లూరు నగరంలో ఈ మూడున్నరేళ్ళలో జరుగుతున్న అరాచకాలను ఇప్పటి వరకు తాను చూడలేదని శ్రీనివాసులురెడ్డి తెలిపారు. 40 ఏళ్ళుగా ఇక్కడ నివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్న ప్రజలపై అనిల్‌కుమార్ కక్ష కట్టాడని దుయ్యబట్టారు. కనికరం లేకుండా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడడం నీచమైన చర్యని కోటంరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాత్రం కోట్లాది రూపాయలతో ఇళ్ళు నిర్మించుకుని ఓట్లేసిన వారిని మాత్రం నడిరోడ్డున పడేశాడని విమర్శించాడు. అభివృద్ధికి తాము అడ్డుకాదని, కాని వారికి ప్రత్యామ్నాయం చూపించకుండా అర్ధరాత్రి జెసీబీలతో ఇళ్ళను కూల్చి వేయడం దారుణమన్నారు. ఆ ప్రాంతవాసుల కన్నీటికి అనిల్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు.గతంలో సిపిఐ నేతలతో కలిసి తాము పోరాటం చెయ్యడం వల్లనే కరెంటు మీటర్లకు కనెక్షన్లు ఇచ్చారని, అయితే నిర్దాక్షిణ్యంగా ఇళ్ళుకూల్చడం హేయమైన చర్యని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశాడు. వారికి తక్షణమే ఇళ్ళు, దుకాణాలు నిర్మించి ఇవ్వాలని లేనిపక్షంలో న్యాయం జరిగే వరకు పోరాడతా మని ఆయన హెచ్చరించారు.టీడీపీ నాయకులు కువ్వారపు.బాలాజీ, మామిడాల.మధు, పసుపులేటి. మల్లిఖార్జున్, జహీర్, నాగేంద్ర, రామగిరి.సుబ్బు, శశి, ప్రసాద్, శ్రీరాములు,వేణు, కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మర్రిపాడు,ఆగస్ట్16,ప్రభాతవార్త: మర్రిపాడు మండలండిసిపల్లిలో మంగళవారం ఎంపిడిఒ నాగమణి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఆత్మకూరు శాసనసభ్యుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ప్రతి గ్రామంలోను మొక్కలు నాటాలని ఈసందర్భంగా ఎంపిడిఒ తెలిపారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాల వారికి మొక్కల పెంపకంపై అవగాహన కల్పించి ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో డిసిపల్లి సర్పంచ్ రేవూరు సుప్రజ, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ నాగార్జున , వైసిపి నాయకులు చిట్టెం శ్రీనివాసులు, రేవూరు రమణారెడ్డి, రేవూరు గోపాల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వేగవంతమైన పాలన అందించేందుకే సచివాలయ వ్యవస్థ : ఆనం

కలువాయి ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రజలకు వేగవంతమైన పాలన అందించే దిశగా సచివాలయ వ్యవస్థను రూపొందించి నవరత్నాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా వ్యవస్థలో సౌకర్యమైన పాలనను అందిస్తున్నారని మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని చిన్నగోపవరం సచివాలయ పరిధిలో మంగళవారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జడ్‌పిటిసి సభ్యులు అనీల్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.ముందుగా గ్రామంలో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.నాడు-నేడు ద్వారా 16 లక్షల రూపాయాల నిదులతో నూతనంగా అంగన్‌వాడీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రతి ఇంటికి ఎమ్మెల్యే అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజాదర్బార్‌లో గ్రామ సమస్యలను సుధీర్ఘంగా సమీక్షిస్తు జగనన్న పథకాలు ప్రజలకు ఏ స్థాయిలో అందుతున్నాయో లబ్ది చేకూరే విషయాన్ని ప్రజలతో మాట్లాడారు. చినగోపవరం సచివాలయ పరిధిలో 1036 ఇండ్లకు నవరత్నాల ద్వారా 3వేల 174 మందికి 8కోట్లా 11 లక్షలా 16 వేల రూపాయాలకు నేరుగా వారి ఖాతలోకి జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించి పిల్లలు,గర్భవతులకు ప్రభుత్వం సరఫరా చేసిన బలవర్ధక ఆహారాన్ని సక్రమంగా పంపీణి చేసేలా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు.చిన్నారులందరు ప్రతి రోజు హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించేదిలేదని అంగన్‌వాడీ సంబంధించిన అధికారులను ఘాటుగా హెచ్చరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గోపవరంలో త్రాగునీటికి ఇప్పటికే జెజెఎం ద్వారా మూడు పనులకు గాను 15 లక్షల రూపాయాలతో పనులు ప్రారంభించడం జరిగిందని ఆనం తెలిపారు.ఎంపియుపి పాఠశాలకు పేస్-2 ద్వారా అదనపు తరగతి గదులకోసం 24 లక్షల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. అదే విధంగా మూడు రోజులలో సచివాలయ పరిధిలో ప్రజా ప్రతినిదులు అధికారులు,సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకు ఇంటింటి కార్యక్రమంలో పాల్గొని వారికి ప్రభుత్వ పథకాలు ఏమేరఅందుతున్నాయో పరిశీలన జరపాలన ఆయన అధికారులను ఆదేశిం చారు. జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి ఆర్‌లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనర సారెడ్డి,గ్రామ సర్పంచ్ గంగవరపు ఓబులమ్మ, చింతలాత్మకూరు సర్పంచ్ ఏలూరు ప్రభావతి ,గంగవరపు రమణారెడ్డి, ఉపసర్పంచ్ బోయిళ్ల వెంకటరత్నారెడ్డి,రామచంద్రారెడ్డి,వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శీనయ్య సేవలు అభినందనీయం

బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త 75 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న బుచ్చిరెడ్డిపాళెం విద్యుత్ సబ్‌డివిజన్ ఏ .డి పి .శీనయ్య సేవలు అభినందనీయమనిఎ.ఇలు అభినం దించారు.ఈసంద ర్భంగా ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలి పారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతు ఆయన ఎంతో అంకితభావంతో విధినిర్వహణ చేస్తా రని అన్నారు.ఏ.డి ఇప్పటికి మూడు సార్లు అవార్డులు అందుకున్నారనివారు తెలిపారు.ఆయన మరెన్నో అవార్డులు అందుకో వాలని కోరారు .ఈ కార్యక్రమంలో బు చ్చిరెడ్డిపాళెం ఎపిఎస్‌పిడిసిఎల్ ఏఇ దయానంద్,బుచ్చిరూరల్ ఏ.ఇసురేష్ బాబు, దామరమడుగు ఏ.ఇ చిన్న య్య,సంగం ఏ.ఇ విజయ్‌కుమార్,దగదర్తి ఏ.ఇ పి.సి. జడరాయ, జూనియ ర్ ఇంజనీర్ హరికృష్ణా, జూనియర్ ఇంజనీర్ ఎస్‌కె జమీ లాబేగం సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు బీదాను కలిసి మెప్పా పీడీ

నెల్లూరుటౌన్,ఆగస్టు 16 ప్రభాతవార్త రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావును నెల్లూరుజిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్రమంగళవారం మర్యాద పూర్వ కంగా కలి సారు .వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున రాజ్యసభకు మస్తాన్‌రావు ఎన్నిక కావడం అభినందనీయమని అ న్నారు .నెల్లూరు నగరంలోని మస్తాన్ రావు నివా సానికి వెళ్లిన రవీంద్ర పుష్ప గుచ్చం అందజేసి అభినందనలుతెలిపారు.ఆంధ్రప్రదేశ్ వాణిని రాజ్యసభలో మస్తాన్ రావు గట్టిగా వినిపిస్తారని ఆశభావాన్ని వ్యక్తం చేశారు .బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా మస్తాన్‌రావు ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. పారిశ్రామిక వేత్త కొన్ని వేల మందికి ఉపాధి కల్పించడమే గాకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానే బీదా మస్తాన్‌రావు కృషి చేశారన్నారు.వెనుకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృసి అభినందనీయమన్నారు.

ఉత్తమ సంక్షేమాధికారిణిగా మల్లేశ్వరమ్మ

సంగం ఆగష్టు 16 ప్రభాతవార్త సంగం బిసి బాలికల వసతిగృహం సంక్షేమా ధికారిణి ఎం.మల్లేశ్వరమ్మ జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్ చక్రదర్‌బాబు ,జిల్లా మంత్రి అంబటిరాంబాబు చేతుల మీదుగా ఉత్తమ సంక్షేమాధికారిణిగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా బిసి సంక్షేమాధికారి వై వెంకట య్య,ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి ఆమెను అభినందించారు. మల్లేశ్వరమ్మ గతంలో కూడా సంక్షేమాధికారిణిగా పలు అవార్డులు అందుకున్నారు.ఆమెను వార్డన్లు అభినందించారు.ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

సంగం సెక్షన్‌ను ఆత్మకూరులో కలిపితే ఉద్యమిస్తాం

సంగం ఆగష్టు 16 ప్రభాతవార్త సంగం సెక్షన్ ఇరిగేషన్ సెంట్రల్ డివిజన్ నుండి ఆత్మకూరులో కలిపితే 5 నియోజకవర్గాల రైతులతో ఉద్యమిస్తామని డిఎల్‌డిఎ చైర్మన్ వీరిచలపతిరావు,జిల్లా వ్యవసాయ మండలి చైర్మెన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి,వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,పెన్నాడెల్టా ప్రాజక్టుచైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు.బుచ్చిరెడ్డిపాళెం ఇరిగేషన్ బంగ్లాలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు అనాదిగా సంగం సెక్షన్ సెంట్రల్ డివిజన్‌లోనే ఉంటు వచ్చిందని వారు తెలిపారు.2009 నియోజకవర్గ పునర్విభజన అనంతరం కూడా సంగం సెక్షన్ సెంట్రల్ డివిజన్‌లోనే ఉందని వారు పేర్కొన్నా రు.సంగం ఆనకట్ట వద్ద నుండి కనుపూరు కెనాల్ (సర్వేపల్లి నియో జకవర్గం),కావలి కెనాల్ (కావలినియోజకవర్గం),కనిగిరి ప్రధాన కాలువ (కోవూరు నియోజకవర్గం),రైట్ అండర్ స్లూయిస్,లెఫ్ట్ అండర్ స్లూయిస్ (నెల్లూరుటౌన్,నెల్లూరురూరల్ నియోజకవర్గాలు)లకు సంబంధించినవి అని వారు తెలిపారు.సంగం ఇరిగేషన్ సెక్షన్ ఆత్మకూరులో కలిపితే భవిష్య త్తులో అనేక ఇబ్బందులు తలెత్తుతాయని వారు వివరిం చారు.జిల్లాలోనే కోవూరు డెల్టా అత్యంత కీలకమైనదని వారు తెలిపారు.ఎస్ఇ కృష్ణమోహన్ ఇష్టానుసారంగా చేస్తున్నారని వారు విమర్శించారు.ఈ నిర్ణయం తీసుకునే ముందు ఎస్ఇ కృష్ణమోహన్ సంబంధిత శాసన సభ్యులకు చెప్పకుండా ఏలా నిర్ణయం తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఆత్మకూరు నాన్‌డెల్టా సెక్షన్‌లో సంగం సెక్షన్ తీసుకొని వెళ్లడం ఏమిటని ఆయన ప్రశ్నిం చారు.ఎ మ్మేల్యే మద్య,రైతుల మద య విబేదాలు సృష్టించేందుకు ఎస్ఇ ప్రయత్ని స్తు న్నారని వారు ఆరోపించారు.వెంటనే ఈ ప్రోసిడింగ్స్ రద్దు చేయకపోతే 5 నియోజకవర్గాల రైతులు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.ఈకార్యక్ర మంలో వైసిపి నాయకులు టంగు టూరు మల్లికార్జునరెడ్డి,జొన్నవాడ దేవ స్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఇప్పగుంట విజయ్ భాస్క ర్‌రెడ్డి ,మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లారెడ్డి, పెను బల్లి సర్పంచ్ ఓడా పెంచల య్య,పలువురు వైకాపానాయకులు ఉన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఏడి శ్రీనివాసులు

బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం విద్యుత్ సబ్‌డివిజన్ ఏడి పి శ్రీనివాసులు 75 వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు,ఇన్‌చార్జి మంత్రి అంబటిరాంబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గతంలో ఏడిగా శ్రీనివాసులు మూడు అవార్డులు అందుకున్నారు.ప్రస్తుతం నాలుగోసారి ఆయన అవార్డు అందుకోవడం పట్ల ఏ.ఇలు,సిబ్బంది ఆయనను అభినందిస్తున్నారు.

డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిని సత్కరించిన 'వంటేరు'

కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త రాష్ట్రపతి ఉత్తమ పోలీస్ సేవా పతాక గ్రహిత ఆంధ్రప్రదేశ్ డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డిని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి దుశ్శాలువతో సత్కరించారు. పూలబొకెని అందజేసి అభినందనలు తెలిపారు. డిజిపిని వంటేరు మంగళవారం కలిసి సత్కరించి ము చ్చటించారు. డిజిపితో వున్న సన్నిహిత సంబంధాల్ని మరోసారి గుర్తు చేసుకున్నారు. మరెన్నో ఉత్తమ సేవా పతకాలు అందుకోవాలని వంటేరు కోరారు. డిజిపి గొప్పతనాన్ని కొనియాడరు.

రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న మనోజ్‌కుమార్

బుచ్చి ఆగష్టు 16 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని శ్రీపురంధరపురం రైతు భరోసా కేంద్రంలోని పశుసంవర్ధక సహాయకులుగా పనిచేస్తున్న వింజమూరు మనోజ్‌కుమార్ 75 వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు.ఈ వార్డును మంత్రి అప్పలరాజు,సంచాలకు డాక్టర్ ఆర్ అమరేంద్రకుమార్ చేతులుమీదుగా మంగళగిరిలో అందుకున్నారు.ఈ సందర్భంగా మనోజ్‌కుమార్‌ని పలువురు అభినందించారు.

2024లో జగన్మోహన్‌రెడ్డి సియం

కలిగిరి, ఆగష్టు16, ప్రభాతవార్త;రాబోవు 2024 ఎన్ని కల్లో జగన్మోహన్‌రెడ్డే ముఖ్య మంత్రి కావడం ఖాయంగా చెబుతు న్నానని ఉదయగిరి శాసన సబ్యులు మేక పాటి చంద్ర శేఖరరెడ్డి తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వంకార్యక్రమంలోబాగంగా మంగళవారం మండల కేంద్రమైన కలిగిరిలో యంఎల్ఏ పర్యటించారు.ఉద యగిరి వైసిపి ప్రచారకార్యదర్శి శాంత కుమారి,అక్కిరెడ్డి బాస్కర్‌రెడ్డి, కలిగిరిజడ్పీటీసి సబ్యులు పాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాటం రవీంద్రారెడ్డి, సర్పంచి రాగి దివ్య, ఉపర్పంచి పాలూరి కొడారెడ్డి, బండారు మనోహర్, మండల తాసిల్దారు క్రిష్ణప్రసాద్, యంపిడిఓ కళాదర్,సిఐ జి.సాంభశివరావు, మండల అధికారులు, సచివాలయ, వార్డుస్యులు, వాలెంటీర్లు, ప్రజలు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి వాజ్‌పేయి చేసిన సేవలు మరవలేనివి

కావలి, ఆగస్టు 16 ప్రభాతవార్త దేశాభివృద్ధి కోసం భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి చేసిన సేవలు మరువలేనివని బిజెపి నేతలు తెలిపారు. బిజెపి కావలి పట్టణ శాఖ అధ్యక్షులు బ్రహ్మానందం అధ్యక్షతన మంగళవారం వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుట్టుబోయిన బ్రహ్మానందంతో పాటు బిజెపి నేతలు కోదూరు మురళీకృష్ణ, మందా కిరణ్‌కుమార్, పరుసు వెంకటేశ్వర్లు, మందా శ్రీనివాసులు, కూరాకుల సవీంద్ర, తూమాటి తిరుపతిస్వామి, జలదంకి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొని వాజ్‌పేయి గొప్పతనాన్ని కొనియాడారు. వాజ్‌పేయి ఆశయాల బాటలో ప్రధాని నరేంద్ర మోడీ పయనిస్తున్నారన్నారు.

అర్ధరాత్రి ఇండ్లు కూలదోయటం అత్యంత దారుణం

నెల్లూరు,ఆగస్టు16 ప్రభాతవార్త-విద్య జాఫర్ సాహెబ్ కాలువకట్టపై 50 సంవత్సరాలకుపైగా నిరుపేదలు నివాసం ఉంటుంన్నారని వారికి ఎటువంటి ప్రత్యామ్నాయం చూపకుండా, తెల్లవారు జామున ఇండ్లు కూలదోయటం అత్యంత దారుణమ ని, మహిళలు, చిన్నారులు, వృద్దులను పోలీసుల సయంతో అధికారులు రోడ్డుపై తోసేయటం హేయ మని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి అధికారులపై, ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం తెల్లవారు జామున నగరంలోని స్థానిక మైపా డుగేటు సెంటర్ నుండి పాతచెక్‌పోస్టు వరకు జాఫర్ సాహెచ్ కాలువకట్టపై నివాసం ఉంటున్న పేదల ఇండ్లను అ ధికారులు కూలదోశారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన బాధి తులతో మాట్లాడి వారి ఆవేదనను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతు బాధి తులను ఇం డ్లు కాళీ చేయించేందుకు అధికారులు అత్యుత్సాహాన్నికి పాల్పడ్డారన్నారు. చిన్నారులు, వృద్దులు అనే తేడా లే కుండా పోలీసు బలగాలను వినియో గించి అర్ధరా త్రి ప్రభుత్వం ఈ దుశ్చర్యకు పాల్పడటం సిగ్గుచేటన్నారు.ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో ఇండ్లు కూలగోట్టే సమయంలో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే అనిల్ చేసిన హడావిడి అంతా ఇంతా కాదని, అధికారంలోకి వచ్చి, మంత్రి పదవి అనుభవిస్తు కూడా ఆయన నియోజకవ ర్గంలోని పేదలకు కనీసం ప్రత్యామ్నా యం కూడా చూపకుండా అర్ధరాత్రి ఇండ్లు కూలదోయటం దారుణమన్నారు. కొద్ది రో జుల క్రితం కూడా ఇక్కడకు విచ్చే సిన ఎమ్మెల్యే అనిల్ ప్రత్నామ్నా యం చూపకుండా వారి ఇండ్లను కూలదోయ మని హామీ ఇచ్చారని బాధితులు తెలిపారన్నారు. కానీ కేవలం రోజుల తేడాతోనే 50 సంవత్సరాలకుపైగా ఆయా ప్రాంతాల్లో ని వాసం ఉంటున్న పేదవారికి పశువుల కంటే హీనంగా , దౌర్జన్యంగా ఇండ్లనుండి బయడటి గెంటేసి వారి ఇండ్లను కూల్చటం మి క్కిలి శోచనీయ మన్నారు. పేదలను న మ్మించి మెసగించిన నగర ఎమ్మెల్యే అనిల్‌కు తగిన గునపాఠం చెప్తామని హెచ్చరించారు. పేదలకు సేవ చేసే అంశాన్ని పక్కనపెట్టి అవినీతికి పాల్పడి సొంత ఆస్తులను పెంచుకున్న

అనిల్‌కు రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవన్నారు. వైకాపా ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు ఇండ్లనిర్మాణం ప్రారంభించలేదని, ఎన్నికల హామీల్లో ఇచ్చిన 9అంగణాల స్థలంలో ఇండ్ల నిర్మాణం ఎంతవరకు వచ్చిందో ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్‌చేశారు. ముందస్తు సమా చారం ఇవ్వకుండా, బాధితులకు ప్రత్నా మ్నాయం చూపించ కుం డా ఇండ్లు ఎలా కూల గొడతారని అధికారులను ప్రశ్నించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట చేపడతామని అవసరమైతే అన్నీ పార్టీనలు ఏకంచేసి న్యాయ స్థానంకు వెల్లతామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్, నాయకులు ప్రశాంత్ గౌడ్, వంశీ, రఘు, సంతోష్ పాల్గొన్నారు.